
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 12 అక్టోబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08





## కమనీయం రాములోరి
# కళ్యాణం

శివాలపల్లిలో వైభవోపేతంగా విగ్రహ ప్రతిష్ట




4లో

## ప్రజా సమస్యల పరిష్కారమే
# తమ లక్ష్యం



5లో



# రబీ సాగు రెడీ

### 37 వేల క్వింటాళ్ల బుడ్డశనగలు సబ్సిడీతో పంపిణీకి సిద్ధం

- అదనంగా 22 వేల క్వింటాళ్ళకు ప్రతిపాదనలు
- 25 శాతం సబ్సిడీతో కిలో రూ.58.50కే..
- ప్రస్తుత వర్షాలు రబీ సాగుకు అనుకూలం
- సాగు పనుల్లో వేగం పెంచిన రైతలు

కడప - మేజర్‌న్యూస్

అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుత వర్షాలు రబీ సాగుకు అనుకూలంగా ఉండటంతో జిల్లా రైతాంగం పంటల సాగుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. బుడ్డశనగ విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు. ఇప్పటికే ప్రభుత్వం జిల్లాకు 37వేల క్వింటాళ్ళ శనగ విత్తనాలను జిల్లాకు మంజూరు చేసింది. 25 శాతం సబ్సిడీతో కిలో రూ.58.50 పై పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మరో 22వేల క్వింటాళ్ల విత్తనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. శుక్రవారం రాత్రి కూడా జిల్లా వ్యాప్తంగా చెప్పుకోతగ్గ వర్షం కురిసింది. 13.8 మి.మీటర్ల సగటుతో 498 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది.

ఖరీఫ్ నష్టాన్ని మరిచి జిల్లా రైతాంగం రబీ పంటల సాగుకు సిద్ధపడుతున్నారు. అక్టోబర్ 1 నుంచి సీజన్ ప్రారంభమైనా మరో 10 రోజుల నుంచి పంటల సాగు ముమ్మరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కూడా రబీకి ఆశాజనకంగానే ఉన్నాయి. గత ఏడాది రబీ సీజన్‌లో 3,63,664 ఎకరాల్లో పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేయగా సీజన్ ముగిసే మిగతా 2పేజీలో

## చంద్రబాబు కడప జిల్లా రైతులంటే
# నీకు అంత చిన్న చూపా

మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి



మైదుకూరు మేజర్‌న్యూస్ : కడప జిల్లా రైతులంటే నీకంత చిన్నచూపు ఎందుకు చంద్రబాబు నాయుడు అని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రశ్నించాడు. కడప జిల్లాలో పంట నష్టపోయిన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆ మాట అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో ఒక ఉల్లినే కాకుండా ప్రతి ఒక్క పంట వేసిన రైతులను ఆదుకోవడం జరిగిందని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గంలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని. అలాగే రైతు భరోసా క్రింద ఒక మైదుకూరు నియోజకవర్గానికి 184 కోట్ల 28లక్షలు అందించారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం కేవలం 5వేల రూపాయలు రైతుల ఖాతలో జమ చేసి ఏదో చేశామని గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ఆ 5వెల రూపాయలకు కూడా కొన్ని కండిషన్లు పెట్టి కొందరికి రాకుండా చేశారని మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు ఏదైనా పంట నష్టము జరిగినప్పుడు ప్రభుత్వము ద్వారా ఆదుకోవాలనే ఉద్దేశంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంటల బీమాను ప్రభుత్వమే చెల్లించిందని అలాగే ..వార్త 2వ పేజీలో

## నకిలీ మద్యం సూత్రదారులను
# శిక్షించాలి



మద్యం సేవిస్తే మరణం లేదా ఆసుపత్రి పాలవుతారు

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: నకిలీ మద్యం సేవిస్తే మరణం లేదా ఆసుపత్రి పాలవుతారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శనివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మొలకల చెరువులో నకిలీ మద్యం పరిశ్రమ ప్రభుత్వ పెద్దల అండదండలతోనే జరిగిందని, ఈ కుంబకోణంలో వచ్చిన డబ్బు ఎక్కడికి వెళ్లిందో తెలియడం లేదన్నారు. మద్యం కుంభకోణంలో అరెస్టయిన వారి తరపున టిడిపి ఆస్థాన న్యాయవాది వాదిస్తారని గుర్తు చేశారు. నకిలీ మద్యం తాగితే మరణం లేదా ఆసుపత్రి పాలవుతారని వివరించారు. యూరియా కొరత తరుణంలో యూరియా ..2వ పేజీలో

## ఉపాధి హామీ శ్రామికులకు
# ఈ కేవైసీ తప్పనిసరి

..వార్త 6పేజీలో



# రబీ సాగుకు రెడీ..

(మొదటి పేజీ తరువాయి)

సమయానికి 2,76,197 ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు అధికారిక రికార్డుల ప్రకారం తెలుస్తోంది. దీంతో ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా ఆ విస్తీర్ణం మేర పంటలు సాగయ్యే అవకాశం ఉనట్నుల్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధాన వాణిజ్య పంటగా జిల్లాలోని కడప, మైదుకూరు, కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, పులివెందుల నియోజక వర్గాల పరిధిలో బుడ్డశనగను అధికంగా సాగు చేస్తారు. 1.70 లక్షల ఎకరాల వరకు సాగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక మినుము, వేరుశనగ పంటలు కూడా ఆశించిన స్థాయిలోనే సాగవుతాయి. ఆమేరకు అధికారులు రబీ ప్రణాళికను రూపొందించి జిల్లాకు అవసరమైన సబ్సిడీ విత్తనాలు కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. దీంతో జిల్లాకు 37 వేల క్వింటాళ్ల బుడ్డశనగ విత్తనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిని ఆయా మండలాల్లోని రైతు సేవా కేంద్రాలకు కేటాయించారు. వీటి పంపిణీకి ఈనెల 9 నుంచే రిజిస్ట్రేషన్ ప్రారంభించారు. ప్రస్తుతం జిల్లాకు మంజూరైన 37 వేల క్వింటాళ్లే కాకుండా అదనంగా మరో 22 వేల క్వింటాళ్ల శనగ విత్తనాలు అవసరమని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా 850 క్వింటాళ్ల మినుములు మంజూరయ్యాయి. మినుములు కూడా మరో 1250 క్వింటాళ్లు అవసరమని ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. వేరుశనగ 3,115 క్వింటాళ్లు, నువ్వు 83, పెసర 205 క్వింటాళ్ళు కలిపి మొత్తం 45,759 క్వింటాళ్ళు కోరినట్లు సమాచారం.

**25 శాతం సబ్సిడీతో బుడ్డశనగల పంపిణీ..**

జిల్లాకు మంజూరైన బుడ్డశనగల విత్తనాల ధరలను ప్రభుత్వం ఖరారు చేసింది. కిలో రూ.78గా ధర నిర్ణయించింది. ఇందులో 25 శాతం సబ్సిడీతో కిలో రూ.58.50కే రైతులకు ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ జిల్లాలో రబీ వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. అయితే విత్తన కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

## సమాజంలో శాంతి, న్యాయస్థాపన ద్వారా మార్పుకు నాంది పలుకుదాం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సమాజంలో శాంతి, న్యాయస్థాపన ద్వారా మార్పుకు నాంది పలుకుదామని జమా అతే ఇస్లామీ హింద్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ రఫీఖ్. ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ అధ్వర్యంలో స్థానిక ఖూబా మస్జిద్ వీధిలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ప్రాంతీయ మహాసభ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అన్ని మతాల వారిని కలుపుకొని ఎంపిజే లక్ష్యాన్ని సాధించాలన్నారు. శాంతి, సమానత్వం, న్యాయం వేదాల నుండి లభించిన, ఖురాన్ నుండి లభించిన, బైబిల్ నుండి లభించినా స్వీకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుతం దేశ,రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు, అందులో ముఖ్యమైనవి సామాజిక, న్యాయ, ఆర్థిక, రాజకీయ, నియంతృత్వ, మతతత్వ, ఫాసిస్టు ధోరణుల వల్ల సమాజం అల్లకల్లోలం అవుతోందని, ఇందులో రాజ్యాంగ సంస్థలు కూడా రాజకీయ చదరంగంలో భాగస్వాములవ్వడం కడు శోచనీయమైన విషయమన్నారు. దీని ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే నియంతృత్వ ధోరణి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇలాంటి తరుణంలో ప్రజల జీవన రంగాలన్నింటా సకారాత్మక మార్పు తీసుకోరావడం కోసం చైతన్యవంతులైన ప్రజలతో, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల సహాయ,సహకారాలతో సమాజంలో శాంతి, న్యాయస్థాపన ద్వారా మార్పు తీసుకుని వచ్చి ఒక సుందర సమాజం కోసం మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ షేక్ అబ్దుల్ ఖదీర్, ఎంపీజే రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అబ్దు స్సుబహాన్, ముఖ్య అతిథులుగా ఎంపిజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం బాష, విశిష్ట అతిథిగా ఏపీసిఆర్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ ప్రసంగించగా, ఎంపిజే జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలిలక దినోత్సవం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి ఆదేశముల మేరకు అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల యందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని కడప వాణి పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ బాలిక దినోత్స వం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని, బాల్య వివాహాల వల్ల కలుగు దుష్ప్రయోజనాల గురించి వివరించడం జరిగినది. అనంతరం ప్రొటెక్షన్ ఆఫీసర్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి జి. సునీత మాట్లాడుతూ చైల్డ్ లైన్ అందిస్తున్న సేవలు, బాలల న్యాయ చట్టం , బాలికలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగినది. సూపర్వైజర్ మాబు చాను పిల్లల ఋతుక్రమ సమయంలో పాటించవలసిన పరిశుభ్రత గురించి వివరిం చడం జరిగినది. సూపర్వైజర్ సరిత వారు సైబర్ నేరాల గురించి ఎలా మోసాలు చేస్తున్నారు. ప్రస్తుతం అంతర్జాలంలో జరుగుచున్న మోసాల గురించి పిల్లలకు అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రభ, ఇంగ్లీష్ టీచర్ విజయ కుమారి, పిల్లలు సిబ్బంది పాల్గొనడం జరిగినది.అంతర్జాతీయ బాలిక దినోత్సవం పరిష్కరించుకొని పిల్లలకు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగినది.

## సూపర్ జీఎస్టీ పై ప్రజలకు అవగాహన



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలో సూపర్ జీఎస్టీపై ప్రచారాన్ని ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా జీఎస్టీలో వచ్చిన రెండు స్లాబ్స్ అమలుతో వినియో గదారులకు లింగారెడ్డిపల్లిలో అవగాహన కార్యక్రమం ప్రారంభమయ్యింది, ప్రజలకు జీఎస్టీ పై ప్రజల్లో అవగాహనా తీసుకురావాలనే లక్ష్యంతో కూట మి ప్రభుత్వం ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల నీటి సంఘము చైర్మన్ కొత్తపల్లి చిన్నరంగారెడ్డి, లింగారెడ్డి పల్లె టిడిపి నాయకులు ప్రజలు స్వామి రంగారెడ్డి, పోకల శ్రీను యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనాలు కొత్త రంగులతో ప్రారంభించిన ప్రభుత్వం




**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలో ని 108 వాహనాన్ని పూజలు చేసి పూలదండ వేసి, టెంకాయ కొట్టి ప్రారంభించిన పొద్దుటూరు డివిజన్ ఇన్చార్జి, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్, మహేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 108 వాహనాలకు కొత్త రంగులతో అలం కరించిన ప్రభుత్వం 108 ప్రతి వాహనానికి మైనర్ రిపేర్లు,ఎలక్ట్రిక్ వర్కులు, వెహికల్ బాడీ లు ఏమైనా దెబ్బతినుంటే వాటిని మార్చి రి పెయింటింగ్ చేసి కొత్త వాహనం అనిపించేలా అలంకరించారు అని ఆయన అన్నారు. అలాగే లింగాల మండలంలో నేటి నుంచి 108 వాహనం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఎం టీ, శ్రీనివాసులు రెడ్డి, పైలట్ భాస్కర్ రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

## నకిలీ మద్యం సూత్రదారులను శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్ బ్రాండ్ తాగితే మరణం అని తెలియదా అని ప్రశ్నించారు. మందుబాబులు జాగ్రత్త పడి కొన్ని రోజుల పాటు తక్కువ ధరకు లభించే మద్యం త్రాగరాదని సూచించారు. కల్తీ మద్యం పై 13న వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర వ్యాప్తంగా కూటమి పాలనలో తయారవుతున్న కల్తీ మద్యం పై నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సోమవారం ఎక్సైజ్ పోలీసు స్టేషను వరకు నిరసన ర్యాలీ, వినతిపత్రం అందిస్తున్నామని వివరించారు. శాంతి యుతంగా తాము నిర్వహించే ఈ కార్యక్రమానికి పోలీసులు సహకరించాలని కోరారు. సుమో బ్రాండ్ మద్యంలో నకిలీ, అసలు కనిపిడితే 10 లక్షల నజరానా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, నాయకులు గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.


## చంద్రబాబు కడప జిల్లా రైతులంటే నీకు అంత చిన్న చూపా

(మొదటి పేజీ తరువాయి)



ఇన్‌ఫుట్ సబ్సిడీని అందించడం జరిగిందన్నారు. ఇన్పుట్ సబ్సిడీ క్రింద 18 కోట్ల రూపాయలను నియోజకవర్గంలోని రైతులకు అందించడం జరిగింద న్నారు. పంట నష్టం వాటిలినప్పుడు 103.33 కోట్ల రూపాయలు డైరెక్ట్ గా నియోజకవర్గంలోని రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కానీ ఆరోజు జగన్మోహన్ రెడ్డి పథకాలు అమలు చేసేటప్పుడు ఏ ఒక్కరిని కూడా పార్టీలకు కులాలకు మతాలకు సంబంధం లేకుండా డైరెక్టర్ రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎంత వర్షం వచ్చినా కూడా ఎర్ర చెరువు వాగు ఎంత ఉప్పొంగి పారినా కూడా ఒక్క రోజులోనే మున్సిపాలిటీలో నీళ్లు లేకుండా అప్పటి అధికారులతో పని చేయించామన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కడప జిల్లాలోని ఉల్లి రైతులకు మోసం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కడప జిల్లాకు ఒక జీవో కర్నూలు జిల్లాకు ఒక జీవో అమలు చేసి కడప జిల్లాలోని ఉల్లి రైతులను దగా చేశారని అన్నారు. ఉల్లి రైతులకు పంట నష్టపరిహారం కింద హెక్టారుకు 50 వేలు ఇస్తానని జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రకటన చేయించి కర్నూలు జిల్లావరకే జీవో పరిమితం చేయడం కడప జిల్లా రైతులను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఒక రోజు కురిసిన వర్షానికి మైదుకూరు మున్సిపాలిటీ మూడు రోజులపాటు నీటిలో ముంచిన ఘనత మైదుకూరు మున్సిపాలిటీ అధికారులకు స్థానిక ఎమ్మెల్యేలకు దక్కిందన్నారు. మైదుకూరు అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలోనే కొన్ని జీవోలు తీసుకొచ్చి వాటికి సంబంధించిన ఆర్డర్స్ కూడా ప్రిన్సిపల్స్ సెక్రటరీ ద్వారా తీసుకురావడం జరిగిందని పత్రికా విలేకరులు సమక్షంలో చూపించడం జరిగింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తున్నామని అన్నారు. అనంతరము కోటి సంతకాల కార్యక్రమం బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపల్ వైస్ చైర్మన్, గల్లావాల్లపల్లె నరసింహారెడ్డి,మూలే భరత్ కుమార్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో బద్వేల్ తెదేపా ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు చెల్లెలు కూతురు శిరీష వెంకట్ కళ్యాణ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రితీశ్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శిరీష, వైస్ చైర్మన్ బసి రెడ్డి రవీంద్రారెడ్డి కలసపాడు పోరుమామిళ్ల కాసినాయన, బి కోడూరు బద్వేల్ గోపవరం అట్లూరు మండలాలు టిడిపి నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సీతా రాముల విగ్రహ ప్రతిష్టలో పాల్గొన వైసీపీ జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి



**చెన్నూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో నిర్వహించిన శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమత్ శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికి వేద పండితులు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గ్రామ ప్రజల తరఫున ఆయనను పూలమాల శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అర్.రామ సుబ్బారెడ్డి,ముమ్మడి సుదర్శన్ రెడ్డి,ఆర్ఎస్ అర్ చిన్నా,ఆదిమూలం శివయ్య యాదవ్,ఆర్ సి కొండా రెడ్డి, ఆదిమూలం పెద్ద పుల్లయ్య, చింతకుంట వెంకటసుబ్బారెడ్డి, ముమ్మడి భాస్కర్ రెడ్డి,లేవాకు సుబ్బారెడ్డి,గొర్రెపాటి శివారెడ్డి, ఆదిమూలం వెంకట సుబ్బయ్య, ఆదిమూలం శంకరయ్య, ఆదిమూలం చిన్న పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నిరాశ పరిచిన ఏపీ క్యాబినెట్ సమావేశం

## ఎస్టియు మండలశాఖ




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** శుక్రవారం జరిగిన ఏపీ క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు దీపావళి కానుకగా ఒక డిఏ ప్రకటిస్తారని ఎంతో ఆశతో ఎదురుచూసినా ప్రకటించకపోవడం చాలా దారుణమని ఎస్టియు పోరుమామిళ్ల మండల శాఖ అధ్యక్ష, ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు కె. పుల్లయ్య, ఎ.జయరామి రెడ్డి,బి.భాష లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల లోని ఎస్టియు ప్రాంతీయ కార్యాలయంలో వీరు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి ఆర్థికపరమైన విషయాలపై చర్చించకుండా కాలయాపన చేయడం తగదని తెలియజేశారు. విజయవాడలో ధర్నా చౌక్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంతోనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ క్యాబినెట్ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యలపై చర్చిస్తారు అనుకుంటే ,ఈ ప్రస్తావనే లేకుండానే క్యాబినెట్ సమావేశము ముగియడంతో ఉద్యోగ ఉపాధ్యాయులకు చాలా నిరాశ కలిగించిందని తెలిపారు. ప్రభుత్వము ఇప్పటికైనా మొండి వైఖరి విడనాడి 12వ పిఆర్సి కమిషన్ను ఏర్పాటు చేసి, 30% ఐఆర్ ను ప్రకటించాలని,పెండింగ్‌లో ఉన్న 4 డిఏలను ప్రకటించాలని, 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెం. 57 అమలు చేయాలని,లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియజేశారు.

# దేశం నేత శ్రీనివాస రెడ్డికి ముస్లిం పెద్దల కృతజ్ఞతలు




**కడప రూరల్, మేజర్‌న్యూస్:** వచ్చే ఏడాది జనవరిలో జరిగే ఇస్తే మా కార్యక్రమం నిర్వహణ కోసం స్థల కేటాయింపు కు అనుమతులు ఇచ్చే విధంగా కృషిచేసిన టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డిని శనివారం ఆయన గృహంలో కలిసి ఇస్తే మా కమిటీ, ముస్లిం పెద్దలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. జనవరిలో కొప్పర్తి పారిశ్రామిక వాడలో మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి సుమారు 5 లక్షల మంది భక్తులు పాల్గొన్నరని, భారీ సమూహానికి సరిపడా స్థలం చూపడం లో శ్రీనివాసరెడ్డి చొరవ చూపడంతో జిల్లా కలెక్టర్ అనుమతించారని కమిటీ సభ్యులు తెలిపారు. అందుకు శ్రీనివాస రెడ్డిని దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించారు.

# అక్రమంగా నిల్వ చేసిన పేలుడు పదార్థాలు స్వాధీనం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలోని శ్రీనివాసనగర్‌ల 7/3853 నెంబర్ గల ఇంటిలో అక్రమంగా ప్రేలుడు పదార్థాలు కలిగి ఉండి టపాసులు అక్రమంగా తయారు చేస్తున్నారని రాబడిన సమాచారం మేరకు టూ టౌన్ సిఐ సదాశివయ్య, ఎస్సై ధనంజయుడు, సిబ్బందితో కలిసి ఆ ఇంటిని సెర్చ్ వారెంట్‌తో పరిశీలించగా ఇంటి నివాసి యజమాని అయిన కలమల్ల నూర్జహాన్ మరియు ఆమె కుమారుడు షరీఫ్ ప్రేలుడు పదార్థాలను బయట నుంచి తీసుకుని వచ్చి ఫైర్ క్రాకర్స్ అనగా టపాకులు చేయడానికి ఇంటిలో భద్రపరిచి తయారు చేస్తుండగా సీజ్ చేశారు. ఈ ఇరువురు ముద్దాయిలు అక్రమంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా పేలుడు పదార్థాలను కలిగి ఉండడం, తయారు చేయడం చట్టరీత్యా నేరం కాబట్టి వారి పైన కేసు నమోదు చేసి చట్టరీత్యా వారి పైన తగిన చర్య తీసుకుంటామని సిఐ తెలిపారు. ఎవరైనా సరే ఎటువంటి లైసెన్సు లేకుండా నివాస ప్రాంతంలో అక్రమంగా పేలుడు పదార్థాలు సంబంధించినటువంటి టపాకులు గాని మందుగుండు సామాగ్రి గాని కలిగి ఉన్నట్లయితే అటువంటి సమాచారాన్ని ప్రొద్దుటూరు పోలీసులకు తెలపి వీటి నివారణకు సహకరించాలని కోరారు.

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం

## చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వై.సుబ్బమ్మ, విజయకుమారి, నాగేశ్వరి,




**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గురుకుల పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు కమలాపురం ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్లు వై, సుబ్బమ్మ, విజయ్ కుమారి, నాగేశ్వరి,ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు ఉన్న ప్రాథమిక హక్కులు, విద్య,పోషకాహారం, ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత, మరియు బాల్య వివాహ నిషేధ చట్టం,సైబర్ సెక్యూరిటీ,, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 10985 అవగాహన కల్పించారు, పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే మీరు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకో గలరని తెలిపారు. అలాగే బాలికలకు అమ్మాయి ప్రాముఖ్యత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు , స్టాఫ్ నర్స్ రెడ్డెమ్మ, పిల్లలు, పాఠశాల సిబ్బంది,పాల్గొన్నారు.

# విద్యుత్ చట్ట సవరణ ముసాయిదా బిల్‌ను వ్యతిరేకించాలి

## ప్రభుత్వానికి ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ వినతి

## యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్ట సవరణ ముసాయిదా బిల్ 2025 మీద రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాల కొరకు కేంద్రం పంపిన ఈ ముసాయిదాను ఎపి ప్రభుత్వం వ్యతిరేఖించాలని ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి కోరారు. శనివారం డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపీపీ లోని యూనియన్ కార్యాలయములో నిర్వహించిన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్ పార్లమెంట్ ఆమోదం పొంది చట్టముగా మారితే మొత్తం విద్యుత్ రంగం ప్రవేటు వ్యక్తుల కంపెనీ ల చేతుల్లోకి వెళ్తుందని అన్నారు . కేంద్రం రూపొందించిన ముసాయిదా బిల్ లో ఒక ప్రాంతములో ఉన్న ప్రభుత్వ విద్యుత్ పంపిణీల సంస్థతో పాటు ప్రైవేటు విద్యుత్ పంపిణి సంస్థలకు కూడా అవకాశము కలుగుతుందని అన్నారు. దీనితో విద్యుత్ వినియోగదారులు ప్రభుత్వ డిస్కొమ్ లనుండి ప్రవేటు విద్యుత్ కంపెనీల వైపు మొగ్గు చూపితే ప్రభుత్వ డిస్కొమ్ లు మరింత నష్టాల్లోకి కూరుకుపోయి చివరకు దివాళా తీసే పరిస్థితి వస్తుందని గుర్తు చేశారు. విద్యుత్ రంగం పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుందని ఆవేదన వ్యక్తం చేసారు . మొదట్లో ఆకర్షణీయంగా ప్రజలను ఆకర్షించి ప్రభుత్వ విద్యుత్ సంస్థలు దెబ్బ తిన్నాక తర్వాత ప్రవేటు విద్యుత్ కంపెనీలు తమ ఇష్టానుసారంగా ఆడిందే ఆట గా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజలకు ఉద్యోగులకు అన్ని విధాలుగా నష్టం చేసే ప్రైవేటీకరణకు దారి తీసిన చట్ట సవరణ బిల్ 2025 ను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు హరి ఓబుళరెడ్డి, శేఖర్,నరసింహులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అన్ని కోణాలలో తీర్చిదిద్ధాలి

## పాఠశాల ప్రధానాచార్యులు అమిత్ సింగ్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడప లో శనివారం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, కడప లో ఐఐటీ బాంబే యురేకా వారు నిర్వహించిన ఎంటర్ప్రెన్యూర్ ఛాలెంజ్ మేళా (వ్యవస్థాపక సవాల్ మేళా) ఆనంద సందోహాల మధ్య ఘనంగా నిర్వహించబడాయాన్ని పాఠశాల ప్రధానాచార్యులు అమిత్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమం కోసం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు సుమారు 30 దుకాణాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు సృజనాత్మకతకు మచ్చుతునకలుగా నిలిచాయి. ఈ దుకాణాలలో ఆహార పదార్థాలు, వినోదాన్ని పంచే ఆటలు, వివిధ రకాల వస్తువులు, దుస్తులు, సాంకేతికతను పరిచయం చేసే అంశాలు, హస్తకళా ఆకృతులు ఇలా అబ్బురపరిచే అనేక అంశాలు చోటుచేసుకున్నాయి. విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యాపార శైలిని దానిలోని మెళకువలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పాఠశాల ప్రధానాచార్యులు అమిత్ సింగ్ మాట్లాడుతూ "విద్యార్థులను అన్ని కోణాల్లో తీర్చిదిద్ది, వారిలో సమగ్రాభివృద్ధిని పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమం కోసం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు సుమారు 30 దుకాణాలు ఏర్పాటు చేశారు. అవి వారి సృజనాత్మకతకు మచ్చుతునకలుగా నిలిచాయి. ఈ దుకాణాలలో ఆహార పదార్థాలు, వినోదాన్ని పంచే ఆటలు, వివిధ రకాల వస్తువులు, దుస్తులు, సాంకేతికతను పరిచయం చేసే అంశాలు, హస్తకళా ఆకృతులు ఇలా అబ్బురపరిచే అనేక అంశాలు చోటుచేసుకున్నాయి. విద్యార్థులంతా ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యాపార శైలిని దానిలోని మెళకువలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ పాఠశాల ప్రధానాచార్యులు అమిత్ సింగ్ మాట్లాడుతూ "విద్యార్థులను అన్ని కోణాల్లో తీర్చిదిద్ది, వారిలో సమగ్రాభివృద్ధిని పెంపొందించడం మా ప్రధాన లక్ష్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానాచార్యులు శ్రీనివాసమూర్తి, రిజిస్టర్ రహమతుల్లా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# నిబంధనలు పాటించని ప్రైవేటు ట్రావెల్స్ పై చర్యలు తీసుకోవడంలో ఆర్టీవో అధికారులు విఫలం

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జిల్లా లో నిబంధనలు పాటించని ప్రైవేటు ట్రావెల్స్ ను తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోకపోవడంతో రోడ్డు రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వరుసగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ప్రమాదాలకు గురి అవుతున్నాయని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జిల్లా లో రోడ్డు రవాణా శాఖ అధికారులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవడం లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు.కారణంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు ఫిట్నెస్ సరిగ్గా లేకపోవడంతో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.శుక్రవారం నాడు ఎర్రగుంట్ల వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బ్రేక్ ఫెయిల్ అయిన సంఘటన చూసాం అన్నారు.అయితే ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరుగలేదని అన్నారు.ఇదే రీతిలో గతంలో కడప జిల్లా ప్రైవేటు ట్రావెల్స్ బస్సు తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన గుర్తు చేశారు.పండుగ సీజన్ లో ప్రజల వద్ద నుండి వేల రూపాయలు ఛార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు.అధిక ఛార్జీల వసూలు,బస్సు ఫిట్నెస్ సమస్య,డ్రైవర్ల పై ఒత్తిడి వంటివి రోడ్డు రవాణా శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎక్కడా చర్యలు తీసుకున్న పరిస్థితి కనపడలేదన్నారు.ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు.

## చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ నీటి కుంటలు



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రధాన రహదారి అత్యంత అధ్వానంగా మారింది. పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలోని మెయిన్ రోడ్డు నుంచి కిలోమీటర్ మేర చిన్న గుంతలు కాస్తా.. గోతులుగా మారాయి. దీంతో రోడ్డుపై ప్రయాణమంటే ప్రజలకు ప్రత్యక్ష నరకంగా మారింది. తాజాగా కురుస్తున్న చిన్నపాటి వర్షాలతో రోడ్లన్నీ నీటి కుంటలను తలపిస్తున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే భారీ వర్షాలు కురిస్తే రోడ్లపై ప్రయాణం చేయడం అత్యంత ప్రమాదకరంగా ఉంటుందని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని వాహనచోదకులు ప్రజలు కోరుతున్నార్ను

## కమనీయం రాములోరి కళ్యాణం

**శివాలపల్లిలో వైభవోపేతంగా విగ్రహ ప్రతిష్ఠ**

**అధిక సంఖ్యలో శ్రీ సీతారామచంద్ర స్వామి వార్లను దర్శించుకున్న ప్రజలు**



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని శివాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శనివారం వేకువజామున శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమత్ శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ప్రాతకాల పూజలు,దీక్షా హోమము, ప్రతిష్ఠంగా హోమము,శ్రీ మహాగణపతి,శ్రీ సీతా రామ లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ సీతా రామచంద్ర స్వామి వార్ల యంత్ర,విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం,శాంతి హోమము,ప్రాణ ప్రతిష్ఠ,గో దర్శనం,జ్వాలా దర్శనం,కన్య దర్శనం,మహా పూర్ణహుతి, మహా కుంభాభిషేకం నిర్వహించారు.అనంతరం స్వాములు వారికీ పూలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం,అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమత్ విగ్రహాలతో పాటు శ్రీ వినాయక స్వామి శ్రీ నాగేంద్ర స్వామి(నాగులు) నడివీధి గంగమ్మ అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు అనంతరం ప్రతిష్ఠించారు.ఉదయం 9 గంటల నుంచి శ్రీ సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది.వేద పండితులు ప్రశాంత్ శర్మ బృందం వేద మంత్రోచ్చారణముల మంగళ వాయిద్యాల నడుమ పుణ్యాహవాచనం,మాంగల్య ధారణ,కళ్యాణ తలంబ్రాలు వంటి ఘట్టాలు సాంప్రదాయ బద్ధంగా అత్యంత శ్రద్ధతో క్లుప్తంగా వివరిస్తూ నిర్వహించారు.ఈ దివ్య కార్యక్రమాన్ని వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణ అక్షతలను శిరసా ధరించారు.భక్తులు స్వామివారికి,అమ్మవారికి కట్నం కానుకలు సమర్పించి తరించారు.అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని కొబ్బరికాయలు సమర్పించి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.మధ్యాహ్నం 12 నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవం

**చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన కార్యక్రమం**



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కడప వారి ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పన ఆధ్వర్యంలో జరిపారు. ఈ కార్యక్రమంలో బాలికలకు ఉన్న ప్రాథమిక హక్కులు, విద్య ,,పోషకాహారం, ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత, మరియు బాల్య వివాహ నిషేధ చట్టం,, సైబర్ సెక్యూరిటీ,, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 10985 అవగాహన కల్పించారు... పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే మీరు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకో గలరని తెలిపారు.. అలాగే బాలికలకు ""అమ్మాయి ప్రాముఖ్యత"" గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మరియు కే.జీ.బీ.వీ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన రోడ్ల పనులు పూర్తి చేయాలి


**- ప్రజల అవస్థలు ప్రభుత్వాలకు పట్టవా? - ఇంత నిర్లక్ష్యమా!**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గత వైకాపా ప్రభుత్వంలో మొదలు పెట్టి, అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రధాన రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో వేంపల్లె పట్టణ సుందరీకరణకు రోడ్ల విస్తరణ పనులు మొదలెట్టారని, అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఆ పనులు అర్ధాంతరంగా ఆగిపోయినట్లు తెలిపారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, మరోసారి భూమి పూజ చేసి ప్రారంభించారన్నారు. అయితే షరా మామూలుగా తయారైందని, ఆ పనులు పునః ప్రారంభానికి నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 16 నెలలైన పట్టించుకోక పోవడం వల్ల, ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు దుమ్ము ధూళి, మరోవైపు వర్షాలు పడినప్పుడు గుంతలమయంతో ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నారన్నారు. కేవలం ఓట్ల సమయంలోనే ప్రజల ఇబ్బందులు గుర్తుకు వస్తాయని పాలకులపై ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వెంటనే రోడ్ల పనులు పూర్తి చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆప్ సభ్యులు పీరుబాషా, ఖదీర్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో రాజకీయ ప్రముఖులు

**కోలాహలంగా పెళ్లి పందిరి**



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలానికి చెందిన పాత సంగటి పల్లె పంచాయతీ, పాత సంగటి పల్లె లో శనివారం నాడు ప్రముఖ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, ఎంపీటీసీ గంగిరెడ్డి గారి నాగ మల్లారెడ్డి(మల్లేష్ రెడ్డి)) తనయుని వివాహ మహోత్సవం స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరిగింది... ఈ కార్యక్రమానికి ఇరుపార్టీల నాయకులు హాజరై వధూవరులు శంకర్ రెడ్డి, భారతి లను ఆశీర్వదించారు.. ముఖ్యంగా వైసీపీకి చెందిన మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, కమలాపురం మాజీ ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, ఏ.పీ.ఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, చింతకొమ్మదిన్నె జెడ్పిటిసి నరేన్ రామా%శీ%జుల రెడ్డి, మాజీ జెడ్పిటిసి భాస్కర్, కడపకు చెందిన ప్రముఖ డాక్టర్ కృష్ణ కిషోర్ రెడ్డి, పెండ్లిమర్రి మండల వైసీపీ ఇంచార్జ్ గొందిపల్లి రమణారెడ్డి, వెల్లటూరు పెట్రోల్ బంక్ యజమాని రామ్మోహన్ రెడ్డి, ఇంకా పలువురు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వివాహ సంబరాల్లో పాల్గొన్నారు..


## ప్రధానమంత్రి ధన ధాన్య యోజన కార్యక్రమం

**పాల్గొన్న పలువురు అధికారులు**




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం లో శనివారం నాడు జరిగిన ప్రధానమంత్రి ధన ధాన్య యోజన కార్యక్రమంలో డి. సి. ఓ .వెంకటసుబ్బయ్య, డి. ఎల్. సి. ఓ. గోపికృష్ణ, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు జి సురేంద్రా రెడ్డి, డి.పి.డి.ఎం ప్రసాద్, పి ఎ సి ఎస్ సీ.ఈ.వో..జి. సుబ్బారెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆంజనేయునికి విశేష పూజలు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృతాభిషేకం, సహస్రనామా ర్చన, అష్టోత్తర శతనామావళి, ఆకు పూజ, దళిత పూజ కైకర్యాల అనంతరం ఆంజ నేయ స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పండితులు మాట్లాడుతూ, సింహాద్రిపురం గ్రామంలో ఎంతో పురాతనమైన ఈ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం మంగళవారం విశేష పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని అందులో భాగంగా శనివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు శ్రీనివాసచార్య భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతా రాములను దర్శించుకున్న నరేన్ రెడ్డి




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని శివాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమత్ శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి నరేన్ రామాంజుల రెడ్డి లు పాల్గొని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆయనకు వేద పండితులు ఆశీర్వాదాలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు గ్రామ ప్రజల తరఫున ఆయనను పూలమాల శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో జీ.ఎన్ భాస్కర్ రెడ్డి,చీర్ల సురేష్ యాదవ్, అర్.రామ సుబ్బారెడ్డి,ముమ్మడి సుదర్శన్ రెడ్డి,ఇంది రెడ్డి శివారెడ్డి,ఆర్ఎస్ అర్ చిన్నా,ఆదిమూలం శివయ్య యాదవ్,ఆర్ సి కొండా రెడ్డి,పెద్ద పుల్లయ్య,ముమ్మడి భాస్కర్ రెడ్డి,లక్ష్మీకర్ రెడ్డి,చింతకుంట వెంకట సుబ్బారెడ్డి,పర్వత రెడ్డి, గొర్రెపాటి శివారెడ్డి,లేవాకు సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

## బెల్లం టీ తాగితే రోజంతా ఎనర్జీ

### – రోగనిరోధక శక్తిని పెంచడానికి దోహదపడుతుంది



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి రోజు ఉదయం చాలా మంది టీ తాగడం ద్వారా రోజంతా శక్తిగా ఉండేందుకు ప్రాధాన్యత ఇస్తారు. అయితే అందులో వాడే తీపి పదార్థం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. సాధారణంగా పంచదార వాడటం ఓ అలవాటుగా మారింది. కాని బెల్లం ఉపయోగిస్తే దాని రుచి మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఎంతో మందిని ఆకట్టుకుంటాయి. బెల్లం వాడి టీ తయారు చేస్తే మృదువైన తీపితో పాటు ప్రత్యేకమైన రుచి కూడా వస్తుంది. ఇది సహజమైన తీపి కావడం వల్ల శరీరానికి హానికరం కాని విధంగా పని చేస్తుంది. రసాయన పదార్థాలు లేకుండా తయారయ్యే బెల్లం శరీరానికి మంచిదిగా పరిగణించబడుతుంది. ఈ టీలో యాంటీ అక్సిడెంట్లు బాగా – లభ్యమవుతాయి. ఇవి శరీరంలో పేరుకుపోయే హానికర రసాయనాల నష్టం ను ఎదుర్కొని ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాళరిస్తాయి. శరీరం బలపడటానికి “ఇవి అవసరం. చలికాలం లేదా ఒత్తిడిలో ఉన్నప్పుడు రోగనిరోధకతను పెంచటానికి బెల్లం టీ దోహదపడుతుంది. ఇంకా ఇందులో ఉండే ఐరన్ వల్ల రక్తహీనత సమస్యలు తగ్గే అవకాశం ఉంది. బెల్లం రెగ్యులర్ గా తీసుకుంటే హిమోగ్లోబిన్ స్థాయి మెరుగవుతుంది. ఇది ముఖ్యంగా మహిళలకు సయోగకరంగా ఉంటుంది. అనేమియా వంటి సమస్యల నివారణకు సహజ మార్గంగా ఈ టీని చూసుకోవచ్చు. జీర్ణక్రియ సజావుగా జరిగేందుకు బెల్లం ఉపశమనం ఇస్తుంది. ఇది జీర్ణాశయాన్ని శుభ్రంగా ఉంచి ఆహారాన్ని సులభంగా జీర్ణించేందుకు దోహదం చేస్తుంది. బెల్లం టీ తాగినప్పుడు అజీర్ణం, బ్లోటింగ్ వంటి ఇబ్బందులు తక్కువగా ఉంటాయి. దీనివల్ల కడుపు తేలికగా అనిపిస్తుంది. పంచదార తీపి వేగంగా రక్తంలో చక్కెరను పెంచుతుంది. కాని బెల్లం తీపి మెల్లగా విడుదలవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి సమతుల్యంగా ఉంటుంది. దీనివల్ల మధుమేహ బాధితులు కూడా దీనిని పరిమితంగా తాగవచ్చు. శక్తి స్థాయిని నిలబెట్టుకునే అవకాశం ఉంటుంది. బెల్లంలో ఉ ఎడే వేడి చేసే గుణాల వల్ల గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. చలికాలంలో బెల్లం టీ తీసుకుంటే శరీరం వెచ్చగా ఉంటుంది. ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలు తగ్గడానికి కూడా ఇది సహాయపడుతుంది. సహజంగా వేడిని పెంచే లక్షణం ఉండడం వల్ల చలికాలంలో రోగనిరోధక శక్తి పెరగడానికి బెల్లం టీ చాలా మంచిది. ఇలా బెల్లంతో చేసిన టీ తాగడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది.

## శతజయంతి విజయదశమి ఉత్సవాలు విజయవంతం చేయండి

### రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శతజయంతి విజయదశమి ఉత్సవాలను విజయవంతం చేయాలని హిందూ బంధు, మిత్రులకు ఆహ్వానం పలుకుతూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా యమ్. దినేష్ గుప్తా,ప్రదాన కార్యదర్శి శ్రీ సరస్వతి విద్యామందిరం పక్త మహేష్, జిల్లా ప్రచారక్,భవదీయ సర్వేశ్వరరెడ్డి ఖండ కార్యవాహ, తదితరులు హాజరవుతారని తెలిపారు వివరాలకు భాస్కర్ బాబు – 9676317779, ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గత 100 సంవత్సరాలుగా 81వేల శాఖల ద్వారా లక్షలాదిమందిని దేశభక్తి, క్రమశిక్షణ గల వ్యక్తులుగా ఆర్ఎస్ఎస్ ఆర్ ఎస్ ఎస్ తీర్చిదిద్దుతున్నది. మన హిందూ సమాజం అనేక వందల సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న అయోధ్య రామాలయ నిర్మాణంలో మరియు అయోధ్య రామ పూజిత అక్షితలను ఇంటింటికి చేర్చడంలో సంఘ కార్యకర్తల కృషి మరువలేనిది. సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్ సంఘచాలక్ ఆర్ ఎస్ ఎస్ చీఫ్ ఇచ్చిన పిలుపును అందుకొని చిట్టచివరి గ్రామంలో కూడా



హిందూ ధర్మం కోసం – దేశం కోసం పనిచేసే హిందువులను కలపడం కోసం ప్రతి గ్రామం ప్రతి బస్తీలో ఉన్న ఇంటింటికీ సంఘ్ ను పరిచయం చేయాలనే యోజనతో శతాబ్ది కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. దానిలో భాగంగా ఈ విజయదశమికి మన ఉప మండలం బస్తీలో జరిపే విజయదశమి ఉత్సవంలో మనమందరం గణవేష్ ఆర్ ఎస్ ఎస్ యూనిఫామ్ ధరించి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాము.

## వాహనం డ్రైవర్ భద్రత మా లక్ష్యం

### స్టాప్, వాష్ అండ్ గో కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జయ రాములు




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్రధాన రహదారులలో ప్రయాణించే డ్రైవర్ తెల్లవారుజామున నిద్ర మత్తులో ఉండి జరిగే రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలనే సంకల్పంతో కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ జిల్లాలోని జాతీయ రహదారులపై స్టాప్, వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కడప ట్రాఫిక్ ఎస్సై జయరాములు పర్యవేక్షణలో పోలీసులు నగరంలోని చెన్నై-కర్నూల్ నేషనల్ హైవే పైన, వై.ఎస్.ఆర్ సర్కిల్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి నుండి శనివారం తెల్లవారుజాము వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారిపై వెళ్తున్న కార్లు, లారీలు, బస్సులు, వ్యాన్లు, తదితర వాహనాల నిలిపి డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపించారు. నిద్ర మత్తు నుండీ తేరుకునేలా టీ కూడా తాగమని పోలీసులు వారికి తెలియ జేశారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు, తదితర వాహనాలు నడిపే సమయంలో తమ కుటు ంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు కడప ట్రాఫిక్ ఎస్ఐ జయరాములు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యతగా గుర్తించి రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేసి గమ్యం చేరాలని వారికి తెలియజేశారు.

## బిజెపిలో చేరిన యెర్రు మల్లికార్జున రెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసు బ్బారెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర నాయకుల సమక్షంలో స్థానిక 12వ డివిజన్ యువ నాయకుడు యెర్రు మల్లికార్జున రెడ్డి శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన పార్టీ సమావేశంలో బిజెపిలో చేరారు.దేశ భద్రత కు,అభివృద్ధికి అహర్నిశలు పాటుప డుతున్న నరేంద్ర మోడీ సారథ్యం నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి రాష్ట్ర నాయకులు పనతల సురేష్, మిట్ట ప్రసాద్ ల చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మోడీ సారథ్యంలో దేశం పటిష్టంగా తయారవుతోందని ఆయన నాయకత్వాన్ని మెచ్చి చాలామంది పార్టీలో చేరుతు న్నారన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన మల్లికార్జున రెడ్డికి 12 వ డివిజన్ ఇన్చార్జిగా నియమిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా 12వ డివిజన్ ఇంచార్జ్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ గారి నాయకత్వాన్ని మెచ్చి ఈరోజు జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర నాయకులు పనతల సురేష్, శ్రీ ప్రసాద్ ల చేతుల మీదుగా పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తనకు పార్టీలో ఏ స్థానం కల్పించినా ఒక కార్యకర్తగా పనిచేస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం శాయి శక్తులా కృషి చేస్తానన్నారు.తనను వెన్ను తట్టి ప్రోత్సహించిన జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసు బ్బారెడ్డికి, నా శ్రేయోభిలాషుల కు,పార్టీ పెద్దలకు, సందర్భంగా పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం

### బ్రిడ్జి పనుల పరిశీలనలో – టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలో లా కాలేజీ బ్రిడ్జి, షామీరియా బ్రిడ్జిల నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించి, పనుల పురోగతిని తెలుసుకుని, నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న కీలక వంతెనలు సమయానికి పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలనే ధ్రుడ సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ గ్రౌండ్ లో దీపావళి





సందర్భంగా పటాసుల స్టాల్స్కు ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి లు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.

# ఆశాలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

## ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం 14న కడప ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళనకు సిద్ధం

## ఏఐటీయూసీ కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ డిమాండ్

**కమలాపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎన్.డి.ఏ. కూటమి నేతలు ఎన్నికల ప్రచారంలో ఆశా కార్యకర్తలకు మెరుగైన వేతనాలు ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న కడప ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి కమలాపురం ఏరియా కార్యదర్శి పి చంద్రశేఖర్ ఏపీ ఆశా వర్కర్ సీనియర్ జిల్లా అధ్యక్షులు పి మరియమ్మ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కమలాపురంలో విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల హామీల లో భాగంగా ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కారంతోపాటు కనీస వేతనం అమలుకు చర్యలు తీసుకుంటానని ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించడానికి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వైపున ప్రయాణం చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పినటువంటి ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఆశాలకు కనీసవేతనం రూ. 26,000/- ఇవ్వాలని, ఉ ద్యోగ భద్రత కల్పించాలని, మెడికల్ ఉద్యోగులుగా గుర్తించాలని, విధినిర్వహణలో ఉన్న ఆశా కార్యకర్త మరణిస్తే ఎక్స్‌గ్రేషియ రూ. 10,00,000/- ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఈ క్రింది డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆశలన్యాయమైన



సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14వ తేదీన కడప ఆర్టీవో కార్యాలయం వద్ద జరిగే ఆందోళన కమలాపురం నియోజకవర్గంలోని పెద్ద చెప్పలి,పాయసంపల్లి, వీరపునాయునిపల్లి,నంది మండలం, పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె,వల్లూరు, చెన్నూరు, కమలాపురం సంబంధించిన ఆశా వర్కర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు అమ్ములు, మంజుల, ప్రభావతి,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో డిఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు అభినందన సభ




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక అభ్యాస్ జూనియర్ కళాశాలలో శనివారం ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి 70 మంది డిఎస్సీకి ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో వుందని, ప్రతి విద్యార్థిని స్వంత పిల్లల భావించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. చంద్రబాబు హామీ మేరకు అధికారంలోకి రాగానే మెగా డిఎస్సీ ఇచ్చారని, భవిష్యత్తులో మరిన్ని డిఎస్సీ లు అందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయుల బాధ్యత గొప్పదని, డాక్టర్, ఇంజనీర్, కలెక్టర్, రాజకీయ నాయకులు ఏ రంగంలో రాణిం చాలన్నా ఉపాధ్యాయుల చేతిలోనే వుందని వివరించారు. కూటమి పాలనలో ప్రజలంతా సంతోషంగా వున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వి.ఎస్. ముక్తియార్, పట్టణ టిడిపి అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కూటమి నాయకులు, డిఎస్సీకి ఎంపికైన అభ్యర్థులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠం నూతన మఠాధిపతి నియామకం కొరకు సమావేశం

## దేవాదాయ శాఖ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ నేతృత్వంలో అభిప్రాయ సేకరణ


## హిందూ సాంప్రదాయంకు చెందిన మఠాధిపతులు,శిష్యులు తమ అభిప్రాయాన్ని చెప్పవచ్చని వెల్లడి

**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం పూర్వపు మఠాధిపతి శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారు శివైక్యం పొంది తరువాత మఠాధిపతి ఎంపికపై కుటుంబ సభ్యుల్లో నెలకొని ఉన్న అనైక్యత భావం వల్ల కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసినదే ఈ విషయంపై రాష్ట్ర అత్యున్నత హైకోర్టు ఇరువురి వాదనలు విన్న తర్వాత హైకోర్టు బ్రహ్మంగారిమఠం మఠాధిపతి నియామక అంశం కొరకు ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో దేవాదాయ శాఖకు ఈ విషయం అప్పజెప్పగా ధార్మిక పరిషత్ వారు నియమించిన దేవాదాయ శాఖ అధికారులు మఠాధిపతి నియామక అంశంపై ఈనెల 28వ తేదీన బ్రహ్మంగారి మఠం ఆలయ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవాలయ శాఖ ఆర్థరైజ్ అధికారి మరియు ప్రాంతీయ సంయుక్త కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మఠాధిపతి నియామక అంశం పైన అభిప్రాయ స్వీకరణలో హిందూ సాంప్రదాయక చెందిన మఠాధిపతులు మరియు స్వామివారి శిష్యులు సంబంధిత



మఠాధిపతులు ఆశావాహులు కందిమల్లయ పుర సంస్థానం ప్రజలు పాల్గొని వారి యొక్క సలహాలను తెలపవచ్చునని వారు ప్రకటనలో తెలిపారు ఎవరైనా రాలేని వారు తమ అభిప్రాయాలను రాసి పోస్టు ద్వారా కూడా ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్, ఆర్థరైజ్ అధికారి మరియు ప్రాంతీయ సంయుక్త కమిషనర్, దేవాదాయ శాఖ, మల్టీ జోన్-2 తిరుపతి అనే చిరునామాకు 28 వ తేది లోపు పంపగలరని ఆయన తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన - ఎమ్మెల్యే డాక్టర్ సుధా



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం కామసముద్రం గ్రామపంచాయతీకి చెందిన కత్తి చిన్నపామిలేటి కుమారుడు కత్తి నరసింహా లక్ష్మీ ల వివాహ వేడుకలో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో అట్లూరు వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, వైసిపి నాయకులు మాధవరెడ్డి మండల ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ ఆర్ వి సుబ్బారెడ్డి, ఎసి రమణారెడ్డి, అరవ శివచంద్రారెడ్డి, మద్దిక మునిరెడ్డి, వరదరాజు పల్లె రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ శ్రామికులకు ఈ కేవైసీ తప్పనిసరి

## నకిలీ మస్టర్ల అక్రమాలకు అడ్డుకట్ట రోజుకు రెండుసార్లు ఫేస్ అటెండెన్స్

## - అట్లూరు ఎంపీడీవో వెంగముని రెడ్డి - అట్లూరు ఏపీవో జయచంద్ర బాబు

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు కలిగి ఉండి పనిచేసే శ్రామికులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని అట్లూరు మండల ఎంపీడీవో వెంగముని రెడ్డి, ఏపీవో జయ చంద్రబాబు ఇరువురు శనివారం ప్రకటన లో విలేకరులకు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీలో నకిలీ మస్టర్ లకు, నకిలీ కూలీలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయని ఇందులో భాగంగా ఉపాధి హామీ శ్రామికులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు ప్రభుత్వం దగ్గరకు వచ్చిన ఫిర్యాదుల మేరకు నిర్ణయం తీసుకుందని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పనులలో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో పనులకు వెళ్లకుండానే కొందరికి మస్టర్లు రాయడం కొన్నిచోట్ల ఎక్కువ పని చేసే శ్రామికులకు కొలతలు తగ్గించి వేయడం వారి కష్టానికి తగ్గ ఫలితం దక్కకపోవడంతో ఫిర్యాదులు ప్రభుత్వం దగ్గరకు వెళ్లడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నకిలీలకు అడ్డుకట్ట వేసేందుకు రోజుకు రెండుసార్లు ఫేస్ అటెండెన్స్ ను తీసుకొచ్చింది ఇకమీదట ఒకరి పేరు మీద ఒకరు పనులు చేసేందుకు ఫోటోలు దిగేందుకు అవకాశమే లేదు అలా చేస్తే పనిచేసిన శ్రామికునికి డబ్బులు రావు జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ



చేయించుకోవాల్సిందేనని ఉపాధి హామీ పనులలో ఇకమీదట ఎటువంటి అవకతవకలకు ఆస్కారమే ఉండదన్నారు అట్లూరు మండల ప్రజలు మీ గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లకు సహకరించి ఇంటి వద్దనే ఉండి ఈ కేవైసీ చేయించుకోవాలని వారు కోరారు ఈ కేవైసీ చేయించుకోని వారు ఉపాధి హామీ పనికి వెళ్లేందుకు వీలుపడదని వారు తెలియజేశారు

# తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :**

ప్రతి తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసు కోవాలని ప్రముఖ న్యాయవాది సుమంత్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన తల్లి చంద్ర లీలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక వీర బ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వ హించారు. ప్రతి ఒక్కరూ తల్లి, తండ్రులను మరిచిపోరాదని, వృద్ధులను గౌరవించాలని, తోచిన సహాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది బాలాజీ, చిట్టి బాబు, వృద్ధాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.




# వెల్లాలలో దాతల భక్తి సంకల్పం

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** త్రేతాయుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాలశ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయాల పునఃనిర్మాణంలో భాగస్వామ్యం అయ్యేందుకు భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నాను శనివారం సిజిఎఫ్ కాంట్రిబ్యూషన్ కు తమకు తోచిన కాడికి భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు అందించారు మరి కొంతమంది భక్తులు తమ ఇష్టాదైవం పట్ల భక్తితో విరాళాలు ఇచ్చారు ప్రొద్దుటూరుకు చెందిన ఉండేలా విజయ భాస్కర్ రెడ్డి రూ25 వేలు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి మండల టిడిపి నాయకులు దుద్దేల సుబ్బిరెడ్డి చేతుల మీదుగా దేవస్థానానికి అందజేశారు అలాగే నంద్యాల జిల్లా బనగానపల్లెకు చెందిన ఎన్ భాస్కర్ రెడ్డి రూ25,116 వేలు ఆళ్లగడ్డ మండలం బత్తులూరుకు చెందిన మునగాల చిన్న సంజీవరాయుడు రూ21 వేలు పాత కడపకు చెందిన కాలువ సుబ్బమ్మ రూ20,016 వేలు చాగలమర్రి మండలం తోడేళ్ళ పల్లెకు చెందిన గడ్డం వినాయకమయ్య గారి సంజీవరెడ్డిరూ20,116 వేలు ప్రొద్దుటూరు వసంత పేటకు చెందిన కె శ్రీనివాసులు రూ20,116 వేలు వేలు ఆళ్లగడ్డ మండలం బత్తలూరు కు చెందిన ఓ వసంతరావు రూ.20,116 వేలు అందించారు ఇప్పటికే శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ పునః నిర్మాణం ద్వారబంధాల పైకప్పు వరకు చేరుకుందిఈ ఆలయానికి దేవదాయ శాఖరూ 2.90 కోట్లు మంజూరు చేయగా భక్తులు సర్వ శ్రేయ నిధికి రూ 65 లక్షలు అందించారు మొత్తం రూ3.55 కోట్లు మంజూరు అయింది ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి కృషితో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి దేవదాయ శాఖ ద్వారారూ3.20 కోట్లు మంజూరు చేయించారు సి జి ఎఫ్ సికాంట్రిబ్యూషన్ కురూ80 లక్షలు అందించాల్సి ఉంది మొత్తంరూ4 కోట్లతో ఆలయ పునఃనిర్మాణం చేపడతారు అందుకోసం దాతలు భక్తులు ముందుకు రావాలని దేవస్థానం ఆధ్వర్యంలో విరాళాలు అందించాలని కోరుతున్నారురూ20 వేలు ఆ పైబడి విరాళాలు అందించే దాతలు పేర్లను చిరస్థాయిగా ఉండేటట్లుగా శిలాఫలకంలో ముద్రిస్తామని తెలిపారు

సిజిఎఫ్ నిధులకు సహకారం



# వైభవంగా శనివారం అభిషేక పూజా కార్యక్రమాలు...





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు అశ్వయుజ మాసం ప్రారంభంతో మూడవ శనివారం సందర్భంగా వేకువ జామునే స్వామి వారికి అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,వచ్చిన భక్తులు మాట్లాడుతు స్వామి వారిని దర్శించుకోవడం వలన మాకు ఉన్న అనారోగ్య సమస్యలు, చీడ, పీడ,నవగ్రహ దోషాలు ఏలినాటి శని దోషం తొలగిపోయి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతూ ఉన్నాయి తెలియజేశారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వామివారి తాంబూలం అందిచి అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు వల్లేర వారి పల్లె గ్రామానికి చెందిన మందల.రాదయ్య ధర్మపత్ని నాగవేణి, కడప ఆర్టీసీ డిఎం గోవర్ధన్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## స్కేటింగ్‌లో సత్తా చాటిన సారా ఇర్ఫాన్




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆ చిన్నారి వయసు పదేళ్లు పట్టుదల ఏకాగ్రత అలుపెరుగని సాధన లక్ష్యంపై గురి పెడితే పథకాల పంట పండాల్సిందే కడప నగరంలోన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎడిఫై ఇంగ్లీష్ మీడియం ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించిన స్కేటింగ్ పోటీల్లో ప్రొద్దుటూరుకు చెందిన ఆణిముత్యం సారా ఇర్ఫాన్ మూడు సిల్వర్ మెడల్స్ లను ఏకకాలంలో సాధించి తన సత్తాను చాటింది. ఈ విజయాలతో స్టేట్ లెవెల్ పోటీలకు ఎంపిక అయ్యింది సారా. రాష్ట్ర స్థాయి పోటీలు విశాఖపట్నంలో జరుగుతాయని నిర్వాహకులు తెలియచేసారు. స్కేటింగ్ పోటీల నిర్వాహకుల వివరాల మేరకు శనివారం ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కడప నగరంలోని ఎడిఫై ఇంగ్లీష్ మీడియం ఇంటర్నేషనల్ పాఠశాలలో స్కేటింగ్ పోటీలను నిర్వహించారు ఇందులో పొద్దుటూరుకు చెందిన పదేళ్ల చిన్నారి సారా ఇర్ఫాన్ అండర్ 14 ఇన్ లైన్ విభాగంలో రింగ్-3, రింగ్-4, రోడ్డు-1 కేటగిరీలలో ప్రతిభను చాటి ప్రేక్షకులను అబ్బురపరిచింది. చిన్నారి కనబరిచిన ప్రతిభకు మూడు సిల్వర్ మెడల్స్ అందాయి పిల్లల ఆసక్తిని గుర్తించి బాల్యంలోనే వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారన మరోసారి నిరూపించింది. ఈ చిన్నారి కనబరిచిన ప్రతిభకు గేమ్స్ ఆర్గనైజేషన్ నిర్వాహకులకు పాఠశాల యాజమాన్యంకు తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా సారా ఇర్ఫాన్ మాట్లాడుతూ జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలలో పాల్గొని విజయాలు సాధిస్తానని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సారా తండ్రి గారైన ఇర్ఫాన్ బాషా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియచేసారు. అలాగే కోచ్ నాగేశ్వర రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** మండలంలోని సుంకేసుల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో శనివారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు రమాదేవి, భారతి మాట్లాడారు. బాలికల పట్ల సమాజంలో కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలు వంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులుగా ఉండాలని సూచించారు. బాలికల విద్య, వైద్య సేవలు, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న నిర్వహించే ఈ దినోత్సవం వెనుక ఉద్దేశ్యం బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వం నెలకొల్పడమేనని తెలిపారు. ఈ సంవత్సరం "నేనే అమ్మాయి - నేనే నడిపించే మార్పు" అనే నినాదంతో కార్యక్రమం కొనసాగుతోందని, అనంతరం "బాలిక" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడీఎస్ సూపర్వైజర్లు, కేజీబీవీ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అల్లాడుపల్లిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు


**చాపాడు, మేజర్‌న్యూస్ :** ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం చాపాడు మండలం అల్లాడుపల్లె దేవలాలు దగ్గర విజయదశమి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వీరభద్రస్వామి దేవాలయం చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, ముఖ్య వక్తగా శ్రీనివాసులరెడ్డి ఆర్ఎస్ఎస్ ప్రాంత సహాకార్యవాహ మరియు జిల్లా కార్యవాహ ప్రసాద్,మండల ప్రముఖ చంద్రఓబుల రెడ్డి ఉపన్యాసించారు , ఈ కార్యక్రమంలో అల్లాడుపల్లి సంఘమండలంలో ఆరు పంచాయతీల నుండి సుమారు 40 మంది గణవేశతో, మొత్తం 100 మంది హిందూ బంధువులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్త శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ నేడు సమాజానికి ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ప్రాధాన్యత వారి అవసరాన్ని తెలియజేశారు, 100 సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ప్రస్తానాన్ని తెలియజేస్తూ నాడు పాకిస్తాన్ యుద్ధంలో సహకరించిన ఘనత ఆర్ఎస్ఎస్ అని ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన సంస్థ ఆర్ఎస్ఎస్ అని నాడు భారత దేశ యుద్ధంలోనూ, దివిసీమ విపత్తులోనూ, సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఆర్ఎస్ఎస్ అని ఆర్ఎస్ఎస్ అంటే వ్యక్తి నిర్మాణమని, మతతత్వం కాదని రెడీ ఫర్ సెల్ఫ్ సర్వీస్ అని ఆర్ఎస్ఎస్ అంటే నేటి భారతీయ ధర్మాన్ని నిలిపేటటువంటి సంస్థని తెలియజేశారు దీనిని కొందరు తప్పుదారులు పట్టిస్తూ తప్పుగా ప్రస్తావిస్తూ బురద చల్లుతున్నారని వారి ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందనే ఉద్దేశంతో ఆర్ఎస్ఎస్ ను వివిధ రకాలుగా విమర్శిస్తున్నారని దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ప్రతి కార్యకర్త తన పని ద్వారా చూపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెరుగు నారాయణ యాదవ్ మాట్లాడుతూ మనమందరము హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈరోజు ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం వల్ల భారతీయులందరినీ మంచి కార్యకర్తలను తయారు చేసిందని ఆర్ఎస్ఎస్ ద్వారా ఈ రోజు సమాజంలో వ్యక్తి నిర్మాణం జరిగిందని ఇటువంటి సంస్థను మన మందరము నడిపించాల్సిన అవసరం ఉందని 40 లక్షల మంది కార్యకర్తలతో ఉన్న ఆర్ఎస్ఎస్‌ను కోటి మంది కార్యకర్తలను చూడాలని కోరిక ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పలువురు సంఘ సేవకులు మరియు హిందూ బంధువులు పాల్గొన్నారు.





# ఓర్వకల్లు జీఎస్టీ బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

### పర్యవేక్షణలో మంత్రితో కలిసి ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి





**కమలాపురం మేజర్‌న్యూస్:** కర్నూల్ జిల్లా ఓర్వకల్లు మండలంలోని నన్నూరు టోల్ ప్లా జా సమీపంలో ఈ నెల అక్టోబర్ 16న నిర్వ హించనున్న జీఎస్టీ భారీ బహిరంగ సభ కో సం జరుగుతున్న ఏర్పాట్లను శనివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి పరి శీలించారు, ఈ సభలో భారత ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు, పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరవ్వ నున్న నేపథ్యంలో భారీ జనసందో హాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి, మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, గిట్టా జయసూర్యలతో కలిసి ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్య రెడ్డి సభా వేదికను, ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రాం తాన్ని, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు, అధికారులు తీసుకుంటున్న చర్య లను అడిగి తెలుసుకున్నారు, వేదిక నిర్మాణ పనుల వేగాన్ని పరిశీలించారు, ఈ పరిశీలన కార్యక్రమంలో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యానారాయణరాజు, ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, నెల్లూరు టిడిపి నేత కో టంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఇతర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.